


# బ్రదికింపుము

**మూలవాక్యము: కీర్తన 80:18** అప్పుడు మేము నీ యొద్ద నుండి తొలగిపోము నీవు మమ్మును బ్రదికింపుము అప్పుడు నీ నామమును బట్టియే మేము మొఱ్ఱపెట్టుదుము.

ప్రభువు నందు ప్రియమైన వారాలారా ప్రభువైన యేసు క్రీస్తు నామములో మీకు శుభము.

గొఱ్ఱెల కాపరియైన దావీదు ఇశ్రాయేలు ప్రజలపైన రాజుగా నియమించబడ్డాడు. కారణం స్తుతి, ఆరాధన. ప్రపంచంలోనే గొప్ప ఆరాధికులలో ప్రధముడు అంటే అతియోశక్తి కాదు. స్తుతి ప్రాధాన్యతను దావీదు వివరించినంతగా మరెవ్వరు తెలియజేయలేదు. దావీదుకు తన జీవితకాలమంతా ప్రజల మధ్యలో సమాజము మధ్యలో దేవుని స్తుతించి, ఆరాధించి, ఘనపరచాలనే బలమైన ఆకాంక్ష ఉండేది. మృతుల లోకములో దేవునికి స్తుతి కలుగదని పాతాళములో దేవునికి కృతాజ్ఞతాస్తుతులు చెల్లించటం జరగదని వాక్యము తెలియజేస్తుంది. **(యెష 38:18,19)** అందుకే దావీదు కోరుకుంటున్నాడు “నన్ను బ్రదికింపుము” అని. నన్ను బ్రదికింపుమని దావీదు దేవునిని ఎలా ప్రాధేయపడుతున్నాడో, ప్రార్థిస్తున్నాడో వాక్యములో పరిశీలిద్దాం. అలాగే మనము దేనిని బట్టి బ్రదుకుతామో వాక్యములో గమనిద్దాం.

**1. నామమును బట్టి బ్రదుకుట:**

**కీర్తన 143:11** యెహోవా, నీ నామమును బట్టి నన్ను బ్రదికింపుము నీ నీతిని బట్టి నా ప్రాణమును శ్రమలో నుండి తప్పింపుము.

**2. వాక్యము చేత బ్రదుకుట:**

**కీర్తన 119:25** నా ప్రాణము మంటిని హత్తుకొనుచున్నది. నీ వాక్యము చేత నన్ను బ్రదికింపుము.

**3. నీతిని బట్టి బ్రదుకుట:**

**కీర్తన 119:40** నీ ఉపదేశములు నాకు అధిక ప్రియములు నీతిని బట్టి నన్ను బ్రదికింపుము.

**4. కృపచొప్పున బ్రదుకుట:**

**కీర్తన 119:159** యెహోవా, చిత్తగించుము నీ ఉపదేశములు నాకెంతో ప్రీతికరములు నీ కృపచొప్పున నన్ను బ్రదికింపుము.

**కీర్తన 119:88** నీవు నియమించిన శాసనమును నేను అనుసరించునట్లు నీ కృపచేత నన్ను బ్రదికింపుము.

**5. నీవిచ్చిన మాట చొప్పున బ్రదుకుట:**

**కీర్తన 119:154** నా పక్షమున వ్యాజ్యెమాడి నన్ను విమోచింపుము. నీవిచ్చిన మాట చొప్పున నన్ను బ్రదికింపుము.

**6. నీ న్యాయవిధులను బట్టి బ్రదికింపుము: కీర్త 119:149**

నీ కృపను బట్టి నా మొఱ్ఱ ఆలకింపుము. యెహోవా, నీ న్యాయవిధులను బట్టి నన్ను బ్రదికింపుము.

**కీర్త 119:156** యెహోవా నీ కనికరములు మితిలేనివి. నీ న్యాయవిధులను బట్టి నన్ను బ్రదికింపుము.

- **దేవుడు బ్రదికిస్తే ఏమి చేయాలి:**

**కిర్తన 119:175** నీవు నన్ను బ్రదికింపుము నేను నిన్ను స్తుతించెదను. నీ న్యాయవిధులు నాకు సహాయ ములగును గాక.

**ముగింపు:-**

బ్రదికుండగానే దేవునిని స్తుతించాలి, ఆరాధించాలి. స్తుతిలోని సంతోషం ఆరాధనలోని ఆనందం మనకు జీవాన్ని ఇస్తుంది. మన జీవితాలలో ఆశీర్వాదాన్ని నింపుతుంది. గనుక ఊపిరి ఉన్నంత కాలం ప్రభువును స్తుతించండి, ఆరాధించండి. పరలోకంలో మనము చేయవల్సిన పని అదే.

**అలాంటి కృప పరిశుద్ధాత్మ దేవుడు మనకందరికి దయచేయును గాక. ఆమేన్...**